## స్వరూపానంద సరస్వతి స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్న ఎంపి



శ్రీస్వరూపానంద సరస్వతి స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న ఎంపి బిబిపాటిల్

**సదాశివపేట, జనవరి 5, ప్రభాతవార్త:** విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానంద సరస్వతి స్వామీజీ నూతన సంవత్సరం సందర్భంగా జహీరాబాద్ ఎంపి బిబిపాటిల్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కొనియాడారు. వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్, ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, రాష్ట్ర నాయకులు జగదీశ్వర్, సిద్దేశ్వర్, బస్వరాజ్, ప్రభాకర్, శంకర్, యువజన అధ్య క్షులు మల్లికార్జున్, శివరాజ్, మహిళ ప్రధాన కార్యదర్శి శారదా పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## హుస్నాబాద్‌కు సిడిఎఫ్ ప్లస్‌ప్లస్ అవార్డు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

**హుస్నాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ పరిశుభ్రత విషయంలో ఎప్పటికపుడూ నిర్వహణలో జాగరూకతతో వ్యవహరిస్తూ పని చేసినందుకు గాను సిడిఎఫ్ ప్లస్‌ప్లస్ అవార్డును తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్ పట్టణం సాధించుకుంది. ఈ నేపద్యంలో టాయిలెట్ల నిర్మాణం, వాటి పరిశుభ్రత నిర్వహణపై రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన వర్క్ షాప్‌లో రాష్ట్ర మంత్రి తారకరామారావు చేతుల మీదుగా హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ సుంకె రాజమల్లయ్యకు అందించారు. ఈ అవార్డు రావడం పట్ల హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, రెండవవార్డు కౌన్సిరల్ బోజు రమర విందర్‌లు శుభాకాంక్షలు అందించారు.



మోతిమాత జాతర ఉత్సవాల్లో పూజలు చేస్తున్న ఆలయ కమిటి బాధ్యులు

## ఘనంగా మోతిమాత జాతర ఉత్సవాలు ప్రారంభం

### -ఆకట్టుకున్న విద్యార్థులు ప్రదర్శనలు

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న గిరిజనుల ఆరాధ్యదైవం మోతిమాత జాతర ఉత్సవాలు గురువారం ఘనంగా ఆరంభం అయ్యాయి. మండలంలోని ఆయా తండాల నుంచి గిరిజనులు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుగా ఆలయ ఆవరణలో జండావిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్జున్ నాయక్ తండా, రాయిపల్లి తండా ఎంపిపిఎస్, జాడిమల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు జాతర ఉత్సవాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆలయంలో కొలువున్న అమ్మవారికి ఆలయ కమిటి బాధ్యులు, బంజార భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు, సర్పంచ్ రామ్‌శెట్టి, కార్యదర్శి దేవిసింగ్, సభ్యులు డైరెక్టర్ కిషన్ పవర్, జడ్పిటిసి సభ్యులు అరుణ మోహన్‌రెడ్డి, గిరిజన నాయకులు తులసిరాం రాథోడ్, మాజీ కౌన్సిలరన నామ రవికిరణ్, శంకర్ నాయక్, ఆయా తండాల గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యతోనే బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయి

### ఎంపి ప్రభాకర్‌రెడ్డి



మహాత్మాజ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**దుబ్బాక/మిరుదొడ్డి(భూంపల్లి అక్బర్‌పేట), జనవరి 5, ప్రభాతవార్త:** విద్యతోనే బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విద్య యొక్క అవశ్యకతను చాటి చెప్పారని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లిలో పూలే కమిటీ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను అయన అవిష్కరించి మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో మెరుగైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. భూంపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అహర్నిలు కృషి చేస్తున్న సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మీ వెంకటయ్యను ఎంపి అభినందించారు. అనంతరం ఎంపిని పూలే కమిటీ సభ్యులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. కొండాపూర్ పెద్ద కవితరాజు, వంజరి సంఘం క్యాలెండర్‌ను అయన అవిష్కరించారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు గజ్జల సాయిలు, కొత్త పుష్పలత, కడతల రవీందర్‌రెడ్డి, సూకూరి లక్ష్మీలింగం, చింతల జ్యోతి కృష్ణ, వల్లాల సత్యనారాయణ, భాస్కరాచారి, ఉమారాణి బాలగౌడ్, జీడిపల్లి రవి, తోట అంజిరెడ్డి, బోయ శ్రీనివాస్, వడ్ల ప్రభాకర్, అయితం శ్రీనివాస్, దుబ్బరాజం, గొట్టం రాధాకృష్ణ, చార్వాక కుమార్, అరుట్ల నారాయణరెడ్డి, పోతనక రాజయ్య, జీడిపల్లి కిషన్, జీడిపల్లి సురేష్, పూలే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనంచేసుకున్న అధికారులు



ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

**బెజ్జంకి, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామంలో 321 సర్వే నంబరులో గల సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని గురువారం ఉన్నతాధికారుల అదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ విజయ ప్రకాష్‌రావు తెలిపారు. గత కొద్ది సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వ భూమిలో కొంత మంది స్థానికులు పశువుల, మేకల పాకలు వేసి స్థలాన్ని అక్రమించుకోవడంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు, పలు భవనాలు ఏర్పాటు చేయడానికి స్థలం లేకుండా పోయింది పలుమార్లు రెవెన్యూ అధికారులు స్థలాన్ని ఖాళీ చేయాలని స్థానికులకు సూచించిన సూచనలు బేఖాతరు చేస్తుండడంతో గురువారం జేసీబీ సహయంతో పశువుల పాకలను తొలిగించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా అధికారులు ముందస్తుగా ఎలాంటి సమాచారం అందించకుండా హుటాహుటిన పశువుల పాకలను తొలగించడం సరైందని కాదని ముందస్తుగా సమాచారం ఇచ్చింటే పాకలను మేమే తొలగించే వారమని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ తుపాకీతో కాల్పులు జరిపిన నేరస్థుడికి ఆరేళ్ల జైలుశిక్ష

**అక్కన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త :** 2020 ఫిబ్రవరి ఐదున తన సమీప కుటుంబాకుడు గుంటి గంగరాజపైపై కాల్పులకు తెగబడిన అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన దేవుని సదానందంకు సిద్దిపేట సీనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి శ్వేతారెడ్డి విచారణ జరిపి సాక్ష్యులు తెలిపిన విషయానికి నేరం రుజువు అయినందున నేరస్థుడు దేవుని సదానందంకు ఆరుఏళ్ళ జైలు శిక్షతో పాటు మరో 15వేల రూపాయలను జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించినట్లు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ వివరించారు. కేసు విషయంపై సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు సంఘటన జరిగిన అసంతరం అప్పటి హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, అనంతరం విధుల్లో ఉండిన సిఐ లేతాకుల రఘుపతిరెడ్డి అనంతరం విధుల్లో చేరిన సిఐ కిరణ్‌లు సాక్ష్యులను చైతన్యపరిచి ధైర్యం కలిగించినందున వారు న్యాయస్థానంలో చెప్పిన సాక్ష్యాల ఆధారంగా న్యాయమూర్తి ఈ కేసులో దువుని సదానందంను దోషిగా నిర్ధారించి తీర్పును ఇచినట్లు చెప్పారు. ఈ కేసులో పబ్లిక్‌ప్రాసిక్యూటర్ రాధాక్రిష్ణ, వేణుగోపాల్, హెడ్‌కానిస్టేబుల్ శివప్రసాద్, కానిస్టేబుల్ ఏఎస్ఐ స్వామిదాసు, రాజమల్లును కమిషనర్ శ్వేత అభినందించినట్లు సిఐ కిరణ్ చెపా ్పరు. వీరికి త్వరలో రివార్డును అందచేయనున్నట్లు సిఐ కిరణ్, ఎస్ఐ తాండ్ర వివేక్ చెప్పారు.

## రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసేది

# పోలీసు, పొలిటికల్, జర్నలిస్టులే

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పోలీసులు, పొలిటికల్ లీడర్, జర్నలిస్టులు రాత్రింబవళ్ళు కష్టపడి పని చేస్తారని..ఈ మూడు వృత్తుల్లో విధులు నిర్వహించే వారు చాలా ఇబ్బందులు పడుతుంటారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో పోలీసు ఆరోగ్య రక్ష రక్షకభటుల ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని గురువారం అయన ప్రారంభించి మాట్లాడారు. సెలవులు లేకుండా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసేది మూడు వృత్తుల వారేనని తెలిపారు. పండగలు వస్తే అందరికీ సెలవులు ఉంటాయి కానీ పోలీసు, ప్రెస్, పొలిటికల్ లీడర్ ప్రజల కోసం ఎప్పటికప్పుడు విధులు నిర్వహించాల్సిందేనని తెలిపారు. ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా రాత్రింబవళ్లు పండగ పబ్బం లేకుండా నిరంతరం శ్రమించే శాఖ పోలీసుశాఖ అన్నారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణలో పోలీసులు నిరంతరం శ్రమిస్తూ ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్టించుకోకుండా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా రక్షక భటులకు ఆరోగ్య రక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలను నిత్యం కంటికి రెప్పలా కాపాడేవారు పోలీసులు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా పోలీసులను ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఆరోగ్యాన్ని గమనించకపోవడం వలన కొద్ది పాటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ లాంటి వ్యాధులు రావడం వాటిని నిర్లక్ష్యం చేయడం వలన అర్గాన్స్ కిడ్నీ, లివర్ గుండె దెబ్బతిని జీవితంలో చాలా బాధపడుతుంటారని వాపోయారు. ప్రభుత్వ అసుపత్రుల పట్ల నమ్మకం కలిగించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమయం దొరికినప్పుడల్లా యోగ, వాకింగ్, రన్నింగ్ చేయాలన్నారు. మానసికంగా శారీరకంగా ఉత్తరేణి దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. రక్షక భటులకు ఆరోగ్య రక్ష కార్యక్రమానికి రూ.15 లక్షలు కేటాయించామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పోలీసులు రాష్ట్రానికి అదర్శంగా ఉండాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నవారికి ఒక ప్రొఫైల్, అనారోగ్యంతో ఉన్న వారికి ఒక ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు ఆరోగ్య రక్ష కార్యక్రమం త్వరలోనే మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ప్రారంభిస్తామన్నారు. సీపీ శ్వేత, వైద్య కళాశాల డైరెక్టర్ విమలథామస్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ తదితరులు మాట్లాడారు.



మహిళా స్నేహిత కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

### మహిళ రక్షణ కోసం స్నేహిత సహాయక కేంద్రం ప్రారంభం

మహిళ రక్షణ కోసం పోలీసు స్టేషన్ అవరణలో స్నేహిత సహాయక కేంద్రాన్ని మంత్రి హరీష్‌రావు సీపీ శ్వేత, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ సీఈవో శివకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా స్నేహిత మహిళా సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే స్నేహిత మహిళ సహాయక కేంద్రాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం నూతనంగా అధునికరించిన సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్‌ను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, ఏసీపీ చల్లా దేవరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు

# ఓటు హక్కు కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్

**మెదక్ అర్బన్, జనవరి5 ప్రభాతవార్త :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తూ వారికి పెన్‌డ్రైవ్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నవంబర్ 9న ఓటర్ల ముసాయిదా ప్రకటించే నాటికి జిల్లాలో 4,06,629 మంది ఓటర్లు ఉండగా నేడు తది జాబితా ప్రకటించే నాటికి 4,09,473 మంది ఓటర్లుగా ఉన్నారని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టడంతో పాటు బ్లాక్ స్థాయిలో ఇంటింటికీ తిరిగి 18 ఏళ్ల నిండిన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయడం, స్వీపన కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వ హించడం వంటి కారణాల వల్ల కొత్తగా 9,860 మంది ఓటర్లుగా నమోదయ్యారని అన్నారు. మెదక్ నియోజకవర్గంలో 2,02,636 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1,05,077 మంది మహిళా ఓటర్లు, 97,556 మంది పరుష ఓటర్లు, ఇతరులు ముగ్గురు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో 2,06,837 మంది ఓటర్లు ఉండగా అందులో 1,04,710 మంది మహిళా ఓటర్లు, 1,02,120 మంది పరుష ఓటర్లు, ఏడుగురు ఇతరులు ఉన్నారని అన్నారు. ఈట్టి ఓటర్ల తుది జాబితాను జిల్లాలోని 576 పోలీస్ బూతులలో ప్రదర్శిస్తున్నామని అన్నారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని, భారత ఎన్నికల కమీషన్ 18 ఏళ్లు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదుకు ఏడాదిలో నాలుగు పర్యాయాలు నమోదు చేసుకోవడానికి అవకాశాలు కల్పించిందని, క్షేత్రస్థాయిలో కార్యకర్తల ద్వారా విస్తృత అవగాహన కలిగించి అర్హులైన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఇది ఎన్నికల సంవత్సరమని, ఈ జాబితానే అన్నింటికీ ప్రమాణికమని అన్నారు. తిరిగి ఓటరు నమోదుకు పోర్టల్ ప్రారంభమవుతుందని, ఫారం-6, 7, 8 అందుబాటులో ఉంటాయని, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారి జాబితాను తుది జాబితాకు అనుబంధంగా చేరుస్తామని అన్నారు. రెండు ప్రాంతాలలో ఓటరుగా నమోదైన వారు కొందరున్నారని ప్రజాప్రతినిధులు తెలుపగా, సరైన వివరాలు అందిస్తే సంబంధితులకు నోటీసులు ఇచ్చి ఒక ప్రాంతంలో తొలగిస్తామని రమేష్ తెలిపారు. అలాగే చనిపోయిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వావరాలు కూడా అందిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నుండి గూడెం ఆంజనేయులు, బీజేపీ నుండి శివ, టీడీపీ నుండి మహమ్మద్ అప్జల్, బీఎస్పీ నుండి అప్పాజిపల్లి సురేష్, ఆర్డీవో సాయిరాం, స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

# అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- మున్సిపల్ ఆదాయానికి గండి

**సిద్దిపేట రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపాలిటీ ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయి కొట్టుమిట్టడుతున్న మున్సిపాలిటీకి రావాల్సిన అదాయ వనరులపై అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదు. సిద్దిపేట మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదన్న అరోపణలు ఘాటుగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు సాగుతుండడంతో మున్సిపాలిటీకీ రావాల్సిన అదాయానికి గండిపడుతుందని చెప్పక తప్పుదు. అనుమతులు లేకున్న ఇష్టానుసారంగా పట్టణంలో భవనాలు, అంతస్తులు నిర్మిస్తున్న ఇక్కడ పట్టించుకునే నాథుడు లేడని పట్టణ ప్రజలు అరోపిస్తున్నారు. పొరపాటున్న ఏవరైనా అనుమతులు లేక పేద వారు ఇంటి నిర్మాణం చేపడితే మాత్రం టౌన్‌ప్లానింగ్ అధికారులు అఘామేఘాల మీద వెళ్లి నిర్మాణాలు నిలిపి వేస్తుంటారు. దీనికి తోడు సవలక్ష నిబంధలను పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుంటారు. కానీ సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా సమీపంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా అంతస్తులు నిర్మిస్తున్న పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ నాయకునికో న్యాయం..పేద వారికో న్యాయమా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప ్పటికైనా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి నర్సాపూర్ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్న అనుమతులు లేని అంతస్తుల నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కుంగి పోతున్న వంతెన..కష్టాలు పడుతున్న ప్రయాణికులు

### ప్రమాదం పొంచిఉన్నా స్పందించని పాలకులు

**మనూర్, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రయాణీకులకు ప్రమాదం పొంచిఉన్నా పాలకులకు పట్టడం లేదు. అధికారులు సందర్శించినా ప్రయోజనం శూన్యమని చెప్పవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని పుల్‌కుర్తి, న్యాల్‌కల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామాల శివారులో నిర్మించిన పుల్‌కుర్తి వంతెన కుంగిపోతోంది. రెండు దశాబ్దాల క్రితం వంతెనై నుంచి లారీ బోల్తా పడగా ఏకంగా 9 మంది ప్రాణాలు హరీమన్నాయి. ఈ వెంతెన గుండానే నారాయణఖేడ్ నుంచి బీదర్, జహీరాబాద్ పట్టణాలకు వెళ్లాల్సి ఉంటుంది. నిజాంపేట నుంచి నారాయణఖేడ్ మీదుగా జహీరాబాద్, బీదర్, న్యాల్‌కల్ తదితర ప్రాంతాలకు, న్యాల్‌కల్ మండలంలోని పంచవటి క్షేత్రంలో కొలువున్న ఆలయాలను దర్శించుకునేందుకు ఈ వెంతెన పై నుంచే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. నిజాంపూట్ నుంచి కర్ణాటకలోని బీదర్ సరిహద్దు వరకు 161/బీ జాతీయ రహదారి మంజూరైనా మరమ్మత్తు పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. అనునిత్యం ఈ వంతెన పై నుంచి వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. వంతెన కుంగిపోవడంతో ప్రయాణించేందుకు ప్రయాణీకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వంతెనను దాటాల్సి వస్తోందని ప్రయాణీకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంగారెడ్డి ఆర్టీసి ఆర్ఎం వెంతెనను సందర్శించి నెలకొన్న ప్రమాదం గురించి సంబంధిత అధికారులకు, పాలకులకు పత్రిక ముఖంగా పేర్కొన్నా పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. మండలంలోని పిప్రి గ్రామం నుంచి పుల్‌కుర్తి వరకు గల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ప్రయాణం సంకటంగా మారినా అధికారులకు, పాలకులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన ప్రాంతంలో మరమ్మత్తు పనులు చేయించి ప్రయాణీకులు సరక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కుంగిపోయిన పుల్‌కుర్తి వంతెన దృశ్యం

# భారీ అగ్ని ప్రమాదం

## పండ్ల షాపు దగ్ధం

## రూ.10లక్షల ఆస్థినష్టం

**సిద్దిపేట రూరల్, జనవరి 5, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో గురువారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సంఘటనలో దుకాణం, పండ్ల దుకాణాలు పూర్తిగా కాలపోయాయి. పానీ పూరి బండి సైతం కాలిపోయింది. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ రోడ్డులోని రిలియన్స్ డిజిటల్ షాపు పక్కన సిద్దిరాజ్ దుకాణం, మహ్మద్ షఫీ పండ్ల దుకాణం, నర్సింలు పానీపురి బండి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి వ్యాపారాలు ముగించుకొని ఇంటికి వెళ్లారు. గురువారం తెల్లవారుజామున పోలీసులు పెట్రోల్‌లింగ్ చేస్తుండగా షాపుల నుంచి మంటలు రావడంతో వెంటనే దుకాణాలో నిద్రిస్తున్న వారిని లేపి మంటలు అర్పేప్రయత్నం చేశారు. పెద్దయెత్తున మంటలు ఎగిసిపడడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైరింజన్ వచ్చి మంటలను అర్పారు. సంఘటనలో రూ.10 లక్షల అస్థినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. కాగా 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరాఘురామ్ సంఘటన్న స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. నష్టపరిహారం అందేలా తన వంతు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. ఇమామ్(అత్తు) సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయాలని కోరారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

## కలెక్టర్‌కు ఈ-పంచాయతీ ఆపరేటర్ల శుభాకాంక్షలు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాలలో ఈ-పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఈ-పంచాయతీ గౌరవ అధ్యక్షుడు మంద లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు చల్లారం వెంకట రాజిరెడ్డిలు మాట్లాడుతూ తాము తొమ్మిది సంవత్సరాలుగా ఈ-పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తూ గ్రామపంచాయతీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పథకాలను అంతర్జాలంలో పొందుపరుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతమయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి, ఈ-గ్రామ్ స్వరాజ్, ఆసరా పెన్షన్లు, డెత్ సర్టిఫికెట్ల నమోదు, బర్త్ సర్టిఫికెట్ల మంజూరు, భవన నిర్మాణ పర్మిషన్లు, ట్రేడ్ లైసెన్స్‌ల మంజూరు లాంటి పనులను ఆన్‌లైన్ చేస్తున్నామని, అలాంటి మాకు మా సేవలను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, తొమ్మిది సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఈ-పంచాయతీ సంఘం ప్రధాన కార్యదర్శి బరిగె నర్సింలు, ఈ-పంచాయతీ సంఘం సభ్యులు పరశురాం, రాజేందర్, ఫణీంద్ర, నాగరాజు, కవిత, రజా తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌కు ఓడిఎఫ్ సర్టిఫికెట్ అందజేస్తున్న మంత్రి

## మంత్రి చేతులమీదుగా ఓడిఎఫ్ సర్టిఫికెట్ అందుకున్న మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం ప్రతి నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత నగరాలుగా మార్చుటకు ప్రతి సంవత్సరం పోటీ నిర్వహించి ప్రజా మరుగుదొడ్లలో సదుపాయాలు, నిర్వహణపై కేంద్ర బృందం ప్రత్యక్ష పరిశీలన ద్వారా ప్రజాభిప్రాయాలు తీసుకొని నగరాలకు వారి సదుపాయాల స్థాయిలను బట్టి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి ఓడిఎఫ్ సర్టిఫికెట్ రావడంతో వాటిని మున్సిపల్ శాఖ, ఐటి శాఖ మంత్రి కెటి.రామారావు చేతులమీదుగా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మున్సిపల్ కమిషనర్ ఎస్.విద్యాధర్‌కు అందజేశారు.

## విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ



టిఎల్ఎం మేళాను పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. గురువారం చిన్నకోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను అమె ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు చదువును సులువుగా అభ్యసించేందుకు ఇలాంటి మేళాలు దోహదం చేస్తాయన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఎంఈవో దేశిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకరాజు, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జా ఆరోపణలో నిజం లేదు..బహిరంగ చర్చకు సిద్దమే



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జెల్లా రవీందర్ 5 ఎకరాల భూమిని కబ్జా చేశారని చేసిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నానని అవసరమైతే అత్మహత్య చేసుకుంటానని బిఆర్ఎస్ నాయకులు, ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే భూమి కబ్జా చేశారని అరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామస్తుల సహకారంతో బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో గ్రామంలో గూడులేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.8 కోట్ల అభివృద్ధి జరిగితే ఉప సర్పంచ్ జెల్లా రవీందర్ కళ్ల లేని కబోదిలాగా గ్రామంలో అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో భూమి లేని పేదలు దరఖాస్తు పెట్టుకుంటే 2013వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వేనంబరు 216లో 18 మందికి పట్టాలు పంపిణీ చేసిందన్నారు. అందులో భాగంగానే వనితకు ఎకరం పట్టా అందించారన్నారు. మంత్రి హరీష్‌రావుపై తప్పుడు అరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. అర్థం, పర్థం లేకుండా అరోపణలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుంటమన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాజబోయిన శ్రీనివాస్, గాలిపెల్లి లక్ష్మణ్, రాగి నాగరాజు, శ్రీనివాస్, అగారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలంటూ ధర్నా



నర్సాపూర్ బస్ డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఎబివిపి కార్యకర్తలు

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తు గురువారం నర్సాపూర్ బస్‌డిపో ఎదుట ఎబివిపి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు అక్షయ్‌గౌడ్, రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రోడ్డుకు అడ్డంగా భైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సాపూర్ నుండి గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాలకు బస్ సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేగాక ఇతర గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సిఐ షేక్ లాల్ మదార్ జోక్యం చేసుకొని విద్యార్థులను నచ్చజెప్పి డిపో మేనేజర్‌తో మాట్లాడిస్తానని చెప్పడంతో వారి ధర్నాను విరమించారు. డిపో మేనేజర్ నరేందర్ మాట్లాడుతూ బస్ సౌకర్యం లేని గ్రామాల్లో రూట్ సర్వేను నిర్వహించి విద్యార్థులకు అనుగుణంగా బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిదంగా సోమవారం వరకు గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాల్లో రూట్ సర్వేను చేసి బస్ సౌకర్యం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఎబివిపి కార్యకర్తలు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సుజిత్‌రెడ్డి, సాయిరాం, వరుణ్, కార్తీక్, నందు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న ఎంపి

**తొగుట, జనవరి 5, ప్రభాతవార్త :** అపదలో పేదలకు మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అండగా నిలుస్తూ అదుకుంటున్నారని పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడికందులకు చెందిన కొల్పుల బాలలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్‌లోని నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య సహాయం కోసం ఎంపి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష 50 వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించారని తెలిపారు. గురువారం సర్పంచ్ గంగనిగళ్ల మల్లయ్యతో కలిసి ఎల్‌ఓసిని బాధితురాలికి అందించారు. ఎల్‌ఓసి మంజూరు చేయించిన ఎంపికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన దావులగళ్ల రామవ్వ కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రమేష్‌గౌడ్, శ్యామల ఎల్లం, గ్రామ పార్టీ అధ్యక్షులు పులి రాజు,నాయకులు బంగారుగళ్ల ఈశ్వర్, మల్లయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు కేంద్రంగా మారుతున్న గజ్వేల్

## ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి





మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** క్రీడలకు గజ్వేల్ వేదికకానుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పేర్కొన్నారు. గురువారంపట్టణంలోని ప్రభుత్వ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం అభివృద్ధిలోనే కాకుండా క్రీడల్లో రాణిస్తుందని, పట్టణంలో క్రీడల కోసం 28 ఎకరాల స్థలాన్ని సిఎం కెసిఆర్ కేటాయించారన్నారు. త్వరలోనే అంతర్జాతీయ ప్రమానాలతో కూడిన క్రీడా హబ్‌ను గజ్వేల్‌లో ఏర్పాటు కాబోతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్నింటిలో ఆదర్శంగా ఉందని, దేశానికే రోల్‌మోడల్ కానుందన్నారు. జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో 13 టీంలు పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి గ్రామానికి, రాష్టానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక రకాల సంక్షేమపథకాలను అవినీతి లేకుండా నేరుగా గడపకు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, స్థానిక కౌన్సిలర్ శీర్ల శ్యామలమల్లేశం, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, బిఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు నవాజ్‌మీరా, రవీందర్, హైదర్ పటేల్, ఎక్బాల్అహ్మద్, జిలానీ, ఇలియాస్‌రావు, విజయరేఖ, నగేష్, గోవర్థన్, నరేష్ పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : దేవేందర్‌రెడ్డి



తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి

**కొండపాక, జనవరి 5, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల్లో నైపుణ్యాతను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం బోధనభ్యాస సామాగ్రి కృత్య మేళాలను నిర్వహించడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండపాకలోని మండల వనరుల కార్యాలయంలో ప్రాథమిక విద్య శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోధనభ్యాస సామాగ్రిని పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాదన్యతను ఇస్తుందన్నారు. విద్యార్థుల్లో దృశ్ర, శ్రవణ అభివృద్ది ఇవి ఎంతో తోడ్పడతాయన్నారు. తరగతి గదిలో నేర్చుకునే అంశాలకు అదనంగా టిఎల్ఎంలు తోడ్పడుతాయన్నారు. ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తక్కువ ఖర్చుతో తయారుచేసిన బోధనభ్యాస సామాగ్రి కృత్యలు చాలా బాగున్నాయని తెలిపారు. వాటిలో అత్యుత్తమంగా ఉన్న వాటిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 43 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 91 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి సుగుణదుర్గయ్య,సర్పంచ్‌లు చిట్టి మాధురి, అరెపల్లి మహదేవ్, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, ఎంపిడిఒ రాంరెడ్డి, ఎంపిటిసిలు సాయిబాబా, అరుట్ల లక్ష్మి, మంచాల అనసుయ, మండల నోడల్ అధికారి బాల ప్రసాద్, కాంప్లెక్స్ హెచ్ఎంలు నాగరాజు, లక్ష్మి, బాలకిషన్, పిజి హెచ్ఎంలు గోపాల్‌రెడ్డి, సిహెచ్ రాంచంద్రం, భైరయ్య, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఎంఐఎస్ సురేందర్, సిఆర్‌పిలు బాలకిషన్, అరుంధతి, గీత, కిషన్ తదితరులు పాలల్గొన్నారు.

# జాతరలో ఘనంగా శ్రీ మల్లిఖార్జునస్వామి కళ్యాణం



గొల్లపల్లిలో శ్రీ మల్లిఖార్జునస్వామి జాతరలో అగ్ని గుండాలు తీస్తున్న దృశ్యం

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లిలో గల శ్రీ కేతకీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్మాణ దాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు ముందుగా శ్రీ మల్లిఖార్జునస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీమల్లికార్జునస్వామి జాతర మహోత్సవాల్లో బాగంగా గురువారం స్వామి వారికి ఘాటాబిషేకం అనంతరం శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది, అంతేగాక స్వామి వారికి గంధ దీపాలు,ప్రత్యేక పూజలు, అభిషేకాలు వంటి కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. సాయంత్రం బండ్లు తిరుగుట, బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శ్రీమలికార్జునస్వామి జాతర ఉత్సవాలకు బిజెపి నర్సాపూర్ పాలక్ కూన శ్రీశైలంగౌడ్, బిజెపి నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితర నాయకులు శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈజాతర మహోత్సవాలకు వచ్చిన అతిథులను జాతర నిర్వాహకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ జాతర ఉత్సవాల్లో ఆలయ నిర్మాణ దాత ,నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ తో పాటు గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొత్త రవిందర్‌గుప్త, గ్రామస్తులు విజయకుమార్‌గుప్త నవీన్‌గుప్త, రామాగౌడ్,కోళ్ళ నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్దే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**ములుగు, జనవరి 5 (ప్రభాతవార్త):** పేద ప్రజల అభివృద్ధియే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని సికింద్రాబాద్ పీర్జాదిగూడ 23వ కార్పోరేటర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ములుగు మండలం బహిలంపూర్ గ్రామంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పేదింటి ఆడబిడ్డల వివాహానికి రూ.లక్షా 116 రూపాయలు అందించి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిరుపేదలకు అందేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వాతి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బూసన్నగారి నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్‌కు చెందిన బూసన్నగారి నరేష్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, నరేష్ పిల్లలకు ప్రభుత్వపరంగా చదువు చెప్పించేందుకు హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కన్నాయాదవ్, సాయిబాబా, కొడిమెల శ్రీనివాస్, బుడుగుల నవీన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా ఉన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## బోధనాభ్యాసన సామాగ్రితోనే విద్యార్థులకు బోధన సులువు

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, జనవరి 5, ప్రభాతవార్త:** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళ మండల స్థాయి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల సిబ్బంది గురువారం దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో తరగతి గదుల్లో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పేటప్పుడు బోధనాభ్యాస సామాగ్రితోనే ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడంతో విద్యార్థులకు పాఠంలోని సారాంశం సులువుగా ఆర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రభుదాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, వార్డు కౌన్సిలర్లు, దేవుని లలిత, ఆస సులోచన, ఆస యాదగిరి, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# అలిరాజపేటలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



మాట్లాడుతున్న ఎల్లేష్

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు గురువారం గ్రామ సర్పంచ్ మొగిలి లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి రజక సంఘం నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ మోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపేందుకు గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామానికి చెందిన స్థానిక ఎంపిటిసి ఎర్రవల్లి రమ్యరవి తమ సొంత ఖర్చులతో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఇప్పిస్తామని ప్రకటించగా స్థానిక సర్పంచ్ విగ్రహ ఏర్పాటుకు తమవంతు విరాళంగా రూ.10,116 అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు రూ.20,116, రజక సంఘం నాయకులు రాచమల్ల కిష్టయ్య రూ.10,116, ఉపసర్పంచ్ రమేష్ రూ.5,116, రాచమల్ల బాలయ్య రూ.5,116, రాచమల్ల కిష్టయ్య రూ.5,116, వెంకటయ్య రూ.5,116, నాగరాజు రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు, బిసిఎ గ్రూపు పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగిలి జనార్ధన్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు యెల్లు రాంరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శ్రాఖ అధ్యక్షుడు శంభయ్యగారి బాపురెడ్డి, రజక సంఘం నాయకులు అక్కారం నర్సింలు, రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, ఎడపల్లి వెంకటయ్య, రాచకొండ బాల్ నర్సయ్య, అక్కరాజు కనకయ్య, కర్ణాకర్, రాచమల్ల నర్సింలు, సంతోష్, యాదగిరి, కిష్టయ్య, ఎల్లేష్, ఆంజనేయులు, బాలయ్య, కనకయ్య, మాజీ ఎంపిటిసి మొగిలి మధుసూదన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మాసన్నగారి రవీందర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కోదండమ్ శ్రీనివాస్‌రెడ్డి, రంగ అశోక్, పండుగ వెంకట్, కాంగ్రెస్ నాయకుడు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి దేవి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పెద్దశంకరంపేట, జనవరి5 ప్రభాతవార్త:** హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం సరస్వతి దేవి విగ్రహానికి పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ అధ్యక్షులు రామచంద్రాచారి, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు క్రిష్ణశర్మ, అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ఇటీవలే అయ్యప్పపై బైరి నరేష్, సరస్వతి దేవిపై రేంజర్ల రాజేష్‌లు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా నాస్తికత్వం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేశారని, వీరిపై వెంటనే ప్రభుత్వం పీడీ యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రాజేశ్వరరావు, గుడి సంతోష్, డాక్టర్ ఫణిందర్, రంగన్న, గుడి రామన్న, వెంకటగిరి, అనంతరాజ్, అభిలాష్, సీతారామారావు, సంగన్న, రాములు తదితరులు ఉన్నారు.

## 7న బోధనోపకరణాల మేళా : ఎంఇవో



మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన మండల స్థాయి బోధనోపకరణముల (టీఎల్ఎం) మేళా మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు మేళా నిర్వహించబడుతుందని, మేళాకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ తదితర విషయాలపై నోడల్ అధికారి నర్సింలు, సముదాయ ప్రధానోపాధ్యాయులు ఖాజా అలీ, శ్రీనివాస్, మండల ఆర్పీలు, సీఆర్పీలు, వివిధ కమిటీ సభ్యులతో గురువారం స్థానిక మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విధిగా టీఎల్ఎం మేళాలో పాల్గొనాలని, ప్రతి ఉపాధ్యాయుడు విషయానికి ఒకటి చొప్పున కనీసం 4 ప్రదర్శనలు రూపొందించాలని, వాటికి సంబంధించిన సమగ్ర వివరణ ఉండాలని సూచించారు. మండల స్థాయిలో విషయమునకు 5 ప్రదర్శనల చొప్పున తెలుగు, ఆంగ్ల, గణిత, పరిసరాల విజ్ఞానములకు సంబంధించి 20 ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి జిల్లా స్థాయి బోధనోపకరణముల మేళాకు పంపనున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్వీ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, జనవరి5 ప్రభాతవార్త:** విద్యార్థి నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్వీ జిల్లా నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. విద్యార్థి నాయకులను అనుక్షణం కాపాడుకుంటామని, వారికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పునీత్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రామాయంపేట మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు రంజిత్, నాయకులు నవీన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగుస్వామి, పాపన్నపేట యూత్ అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, బద్రి మల్లేశం, నిజాంపేట యూత్ అధ్యక్షులు మొహరం రాజు, శంకరంపేట యూత్ అధ్యక్షులు నరేష్, నిజాంపేట విద్యార్థి అధ్యక్షులు నాగరాజు, నగేష్ పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లిలో ప్రజల వద్దకే ఆర్టీసీ



మాట్లాడుతున్న డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ప్రజల వద్దకే ఆర్టీసీలో కార్యక్రమంలో భాగంగా మెదక్ డిపో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లు మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న పథకాలను వివరించారు. వికలాంగులకు, విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాలు, శుభకార్యాలకు తక్కువ ధరలకే బస్సులను అద్దెకు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పోతంశెట్టిపల్లి గ్రామస్థులు మెదక్ నుండి కొంగోడ్, జలాల్‌పూర్‌ల మీదుగా వెల్దుర్తి వరకు బస్సును పునరుద్ధరించాలని డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లకు వినతిపత్రం అందజేశారు. డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లు సానుకూలంగా స్పందించి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గడ్డమీది నాగరాణి నర్సింలు, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, మాజీ సర్పంచి చిట్యాల యాదయ్య, కండక్టర్లు జూలకంటి సంగమేశ్వర్, సిద్ధిరాములు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 7న నర్సాపూర్‌లో మెదక్ జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** ఈ నెల 7న నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల సాఫ్ట్‌బాల్ బాలుర అకాడమీలో మెదక్ జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణగుప్త తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుండి 13 వరకు మరియు 21 నుండి 23 వరకు నిర్మల్, భూపాలపల్లిలో జరిగే 9 వ రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళల,పురుషుల చాంపియన్ షిప్ లో పాల్గొనే మెదక్ జిల్లా సీనియర్ పురుషుల, మహిళల జట్ల ఎంపికను నర్సాపూర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొన దలిచే అభ్యర్థులు తమ ఆధార్ కార్డుతో ఈ నెల 7 న ఉదయం 10 గంటలకు నర్సాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు కోచ్ షానవాజ్ ఫోన్ నెంబర్ 9949190039 ను సంప్రదించాలని ఆయన సూచించారు.



మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రోజాశర్మ

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త :** రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్‌లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ కొండం వనితిరవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్చి కొనుగోలు కేంద్రాన్ని మిర్చి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రంలో ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు రాధాక్రిష్ణశర్మ, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, లింగారెడ్డి, ములకల కుంటయ్య, ములకల కనకరాజు, తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, పోశయ్య, దత్తు దేవయ్య, గుండెల్లి వేణు, మార్కెట్ కమిటీ కార్యదర్శి గ్యాదరి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషిచేయాలి

### బిజెపి నేత గుజ్జు సత్యనారాయణ



మాట్లాడుతున్న గుజ్జు సత్యనారాయణ

**అక్కన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త :** బిజెపి పటిష్టతకు కార్యకర్తలు కృషిచేయాలని అసెంబ్లీ ప్రభారి గుజ్జు సత్యనారాయణ, మండల ఇంచార్జీ జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈనెల 7వ తేదీన పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా వర్చ్యువల్ సమావేశాన్ని నిర్వహించనున్నారని, దీనికి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, హుస్నాబాద్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణు గోపాల్‌రావు, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్, నాయకులు సుధాకర్‌నాయక్, లావుడ్య మహేష్, చెరుకు సంపత్, రవీందర్, సురేష్, రైనానాయక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిరికిపంద చర్యలు మానుకోవాలి



నిరసన తెలుపుతున్న బిఎస్‌పి నాయకులు

**హుస్నాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ ప్రభుత్వం పిరికి పంద చర్యలు మానుకోవాలని బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను బిఆర్‌ఎస్ ప్రభుత్వం దొంగచాటుగా వినడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ పిరికి పంద చర్యలకు దిగకుండా ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేష్, ఎనగందుల శంకర్, వెంకన్న, శరత్‌బాబు, సాయితేజ, బిక్షపతి, విక్రమ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలి

### ఎంపిపి అనితశ్రీనివాస్, జడ్‌పిటిసి యాదగిరి



టిఎల్‌ఎం మేళలో పాల్గొన్న అనిత, యాదగిరి తదితరులు

**రాయపోల్, జనవరి 5, ప్రభాతవార్త :** విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. రాయపోల్‌లో నిర్వహించిన టిఎల్‌ఎం మేళలో వారు పాల్గొన్నారు. మేళలో విద్యార్థులకు బోధించే విధానాన్ని ఉపాధ్యాయులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించారు. ఆనంతరం సబ్జెక్టుల వారిగా ఆయా పాఠశాలలకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్,మండల విద్యాధికారి నరసవ్వ, మండల నోడల్ ఆఫీసర్ కర్ణాకర్, దౌల్తాబాద్ మండల నోడల్ ఆఫీసర్ బసవరాజు, రాంసాగర్ ఉన్నత పాఠశాల ఎచ్‌ఎం సత్తయ్య,దౌల్తాబాద్, రాయపోల్ మండలాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇబ్బందులు

**అక్కన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త :** 15వ ఆర్థిక సంఘం నిధులు నాలుగు నెలలుగా రాకపోవడం వల్ల సర్పంచ్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కన్నపేట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిధులు విడుదల కాకపోవడం ఒక ఎత్తేయితే ఇటీవల ఒక నెల నిధులు విడుదలైనా కార్యదర్శులు బిల్లులు ఇవ్వమన్నా ఇవ్వడం లేరని,వాళ్లకు అధికారులు చెప్పలేదని బిల్లులపై సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఈ విషయంపై శనివారం సర్పంచ్‌లు అందరూ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధికారులను కలవనున్నట్లు తెలిపారు.

## టైలరింగ్ కోర్సుపై ఉచిత శిక్షణ : సిడిపిఓ హేమాబార్గవి

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళ కమిషన్ ఆధ్వర్యంలో ఏఆర్‌ఈఎస్ ఎన్జీఓ, ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పైలెట్ ప్రాజెక్ట్ జెండర్ డిస్క్రిమినేషన్ ఫ్రీ సొసైటీ కార్యక్రమంలో భాగంగా బాలికలకు, మహిళలకు నర్సాపూర్‌లో టైలరింగ్ కోర్స్‌లో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ హేమాబార్గవి తెలిపారు. ఈ ఉచితశిక్షతోపాటు కోర్సు పూర్తిచేసినవారికి సర్టిపికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల వారు మీ దగ్గరలోని అంగన్‌వాడి కేంద్రాల్లో గాని లేదా నర్సాపూర్ లో జూనియర్ సివిల్ కోర్టు పక్కన గల ఐసిడిఎస్ పాత భవనంలో తమ పేర్లను ఈ నెల 8 తేదీలోపు నమోదు చేసుకోవాలని సూచించారు.ఉచితంగా ఇచ్చె ఈ టైలరింగ్ శిక్షణను మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ హేమాబార్గవి తెలిపారు.

### ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ

# ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కొద్ది రోజుల నుంచి తమకు న్యాయం చేయాలని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ మండి పడ్డారు. గురువారం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులు సంగెం మధుతో కలిసి మాట్లాడారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు అనేక ఆశలతో ఉద్యోగం వస్తుందని నమ్మి దరఖాస్తు చేసుకుని పరీక్షలకు సిద్ధమవుతుంటే వారి ఆశలపై నీళ్ల చల్లే విధంగా ప్రభుత్వం, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వ్యవహరిస్తుందన్నారు. కోర్టు తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, రిక్రూట్‌మెంట్ బోర్డు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

అభ్యర్థులకు న్యాయం చేయాలని మల్టిపుల్ క్వశ్చన్ విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ని అమలు చేయాలని తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలపాలని.. ఈవెంట్స్‌ని పాత పద్ధతిలోనే నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. 1600 మీటర్ల రన్నింగ్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్‌కి అవకాశం ఇవ్వాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయండతోపాటు ప్రగతిభవన్ ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామగళ్ల నరేష్, చిట్యాల శేఖర్, డాకురి సంపత్, జక్కు హరీష్, సుమన్, నవీన్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామికి వెండి వస్తువులను అందజేస్తున్న భక్తుడు

## దేవాలయ అభివృద్ధికి భక్తులే ముఖ్యం

### చైర్మన్ గీస బిక్షపతి

**కొమురవెల్లి, జనవరి 5, ప్రభాతవార్త :** దేవాలయ అభివృద్ధికి భక్తులే ముఖ్యమని మల్లికార్జునస్వామి దేవాలయకమిటీ చైర్మన్ గీస బిక్షపతి అన్నారు. శ్రీమల్లికార్జునస్వామికి కరీంనగర్‌కు చెందిన పడిగెల మహేష్‌గుప్తా గురువారం రూ. 90 వేల విలువ చేసే కిలో 250 గ్రామాల వెండి వస్తువులు చైర్మన్ గీస బిక్షపతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం సందర్భంగా బంగారు కిరీటం చేయించడం జరిగిందని, త్వరలో అమ్మవార్లు శ్రీమేడాలమ్మదేవి, కేతమ్మ వార్లకు మ ంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిల సూచనల మేరకు స్వర్ణ కిరీటాలు, స్వామి వారికి బంగారు కోరమీసాలు చేయించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల 11న ధర్మకర్తల మండలి సమావేశంలో ప్రతిపాదనలు తీర్మాణం చేసి వచ్చే కళ్యాణంలోపల తయారు చేయించి అలంకరిస్తామన్నారు. స్వామి వారికి వెండి వస్తువులు అప్పగించిన భక్తుడు పడిగెల మహేష్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, జూనియర్ నర్సింలు, మధుకర్ పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఇవో



క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపా, జనవరి 5, ప్రభాతవార్త :** టిపిటిఎఫ్ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ విద్యార్థులకు విద్యనందిస్తు, నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడతారని ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి టిపిటిఎఫ్ సభ్యులను ఆయన అభినందించారు. గురువారం మండల కే ంద్రంలో టిపిటిఎఫ్ క్యాలండర్‌ను అవిష్కరించి మాట్లాడారు. అనంతరం అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యకృష్ణ, జిల్లా నాయకులు రామస్వామి, మండల అధ్యక్షుడు కనకయ్య, ప్రధాన కార్యదర్శి పద్మారెడ్డి, హెచ్‌ఎం రాంచంద్రం, నాగరాజు, బైరయ్య, గోపాల్‌రెడ్డి, లక్ష్మి, నాయకులు శంకర్, శ్రీనివాస్, తిరుపతి, వెంకటయ్య, యాదగిరి, లక్ష్మారెడ్డి, సునిత, కళా కిరణ్, నాగరాణి, లావణ్య, మాధవి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, జనవరి 5 ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో గురువారం టిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల విద్యాధికారి బుచ్యానాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.రవి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పైరవీలతో ప్రయోజనముండదని అన్నారు ఉపాధ్యాయులు ఉద్యమ స్పూర్తిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు రవి,. విశాలాక్షి, మండల అధ్యక్షులు గణేశ్, ఉపాధ్యక్షులు డాకియా, మహిళా ఉపాధ్యక్షురాలు ఆశ్రషాహీన్, ప్రధాన కార్యదర్శి నాగూల్‌మీరా, కోశాధికారి రాజు, కనకరాజు, కార్యవర్గ సభ్యులు సునీత, రమేశ్‌రాజు, కళారాములు, బాస్కర్, రంజిత్, అప్పలనాయుడు, శ్రీహరి, రవిరాజు, రాజు, రాంబాబు, కెవిఆర్‌నాయుడు, హెచ్.రవి, వి.రవి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఓ బుచ్యానాయక్ తదితరులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న కౌన్సిలర్ రాధవేణుగోపాల్

## పట్టుదలతో చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలి

### కౌన్సిలర్ రాధవేణుగోపాల్

**నంగునూర్, జనవరి 5, ప్రభాతవార్త :** ప్రభుత్వ, గురుకుల పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని నర్మెట గ్రామంలోని కస్తూరా ్భగాంధీ బాలికల పాఠశాలలో గురువారం బిజెపి మహిళ మోర్చా అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థినిలు పై చదువులు చదవడానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అమె బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, యాదమల్లు, పాఠశాల హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ కాలమాని ఆవిష్కరణ



టీపీటీఎఫ్ క్యాలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

**చిన్నశంకరంపేట, జనవరి 5, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నతస్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిదేనని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్‌చారి, ఉపాధ్యాయులు విశ్వనాథం, ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదవర్గ సభ్యులు శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీని వాస్ రెడ్డి, సుధాకర్, ఫణీంద్ర, ఉపాధ్యాయులు జహీర్, రవి, చంద్రం ఉన్నారు.

## రుచి లేని అక్షయ పాత్ర భోజనం

**చిన్నశంకరంపేట, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అక్షయ పాత్ర ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది. కాని, ఆ బోజనాన్ని ఇష్టపడుట లేక విద్యార్థులు ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నారు. గురువారం చిన్నశంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ భాగ్యలక్ష్మి రెడ్డి పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఆ భోజనం తింటే అరుగడం లేదని, కడుపునొప్పి వస్తుందని పిల్లలు తెలిపినట్లు ఆమె వివరించారు. పిల్లలు ఇష్టపడని భోజనం పెట్టడం ఎందుకని, పాత పద్ధతిలోనే పాఠశాలలో అన్నం వడ్డించాలని ప్రభుత్వాన్ని కోరారు. అక్షయ పాత్ర వారితో మాట్లాడి రుచికరంగా భోజనాన్ని విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి యాదగిరికి ఆమె సూచించారు. ఆమె వెంట నాయకులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులకు సన్మానం

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా ఎన్నికైన మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడిగా గండి మల్లేష్‌యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పెరుగు అయిలేష్‌యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్యయాదవ్‌లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బాబురావు యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపధ్యంలో నూతనంగా అఖిల భారత యాదవ మహసభ అధ్యక్షులుగా ఎన్నికైన వీరిని నర్సాపూర్ యాదవ సంఘం నాయకులు ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్, రాంచరణ్‌యాదవ్, మాచునూరి నవీన్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శివరాంలు యాదవ్, చల్ల మహేశ్‌యాదవ్, శంకర్‌యాదవ్, దేవరాజ్‌యాదవ్, రాజుయాదవ్ సన్మానించారు.



అధ్యక్షులను సన్మానిస్తున్న నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు

# యాదవ సంఘం జిల్లా అధ్యక్షులకు సన్మానం

**రామాయంపేట, జనవరి 5, ప్రభాతవార్త :** యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి ఐకమత్యంగా కృషి చేద్దామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గండి మల్లేశ్ యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మామిళ్ల ఐలయ్యయాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెరుగు ఐలేష్ యాదవ్‌తో కలిసి గురువారం రామాయంపేట మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గండి మల్లేష్‌యాదవ్ ను ఉమ్మడి జిల్లా మెదక్ జిల్లా యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీహరియాదవ్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో యాదవులు ముందుండాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షులు గండి మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చోళ రాంచరణ్‌యాదవ్, రామాయంపేట మండల అధ్యక్షులు బసన్నపల్లి రాజు యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు పూడెం దేవరాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పల్లె రాజుయాదవ్, సంఘంబాధ్యులు గాయంతి కుమార్ యాదవ్, గాయంతి చంద్రయ్య, అన్నమైన పోచయ్య, అన్నమైన సిద్దరాములు, ఎర్రగొల్ల రమేష్, తాడెం మల్లయ్య, పల్లె సత్తయ్య, బండారి శివకుమార్, రామాయిపల్లి యాదగిరి, పలువురు పాల్గొన్నారు.



యాదవ సంఘం నాయకులకు సన్మానం చేస్తున్న దృశ్యం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజాంపేట, జనవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర, ఉమ్మడి మెదక్ జిల్లా వంజరి సంఘం నూతన క్యాలెండర్‌లను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంజరి కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని భరోసా ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వంజరి సంఘం అధ్యక్షులు మావురం ప్రభాకర్,ఉపాధ్యక్షులు ధాత్రిక సదాశివలింగం, ధాత్రిక మారుతి, మావురం రామచంద్రం, జిట్టి ప్రసాద్, ఆముద రాజు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగు విధానంపై అవగాహన సదస్సు

**రామాయంపేట, జనవరి 5, ప్రభాతవార్త :** వ్యవసాయాధికారి రాజ్ నారాయణ ఆద్వర్యంలో మండలపరిధిలోని పర్వతాపూర్,దంతేపల్లి గిరిజన తండాల్లో వ్యవసాయ సాగు విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియ, భాస్వరం కరిగించే జీవన ఎరువు వడకం గూర్చి గిరిజన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రెక్కల పురుగుల పాలిటీ బ్రహ్మాస్త్రం సోలార్ లైటు ట్రాప్ అన్నారు. వరిలో కాండం తొలుచు పురుగు మొక్కజొన్నలో కాండంలో తొలుచు పురుగు కత్తెర పరుగు ప్రత్తిలో గులాబీ రంగు రెక్కల పురుగు వివిధ కూరగాయ పంటల్లో పొగాకుల అద్దెపురుగు, శనగ పచ్చ పురుగు వంటి పురుగుల వివిధ పంటల్లో 30 శాతం వరకు పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణతో పాటు రైతులు పాల్గొన్నారు.

## శబరిమల అన్నదానానికి 30 క్వింటాళ్ల బియ్యం అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 5, ప్రభాతవార్త :** భాగ్యనగర్ అయప్ప సేవా సమితి(బ్యాస్) ఆధ్వర్యంలో శబరిమలలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి రామాయంపేట అయ్యప్ప సేవా సమితి నుండి 30 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. గురువారం భాగ్యనగర్ అయప్ప సేవా సమితి(బ్యాస్) రామాయంపేట ప్రధానకార్యదర్శి, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ నేతృత్వంలో మాల ధరించిన స్వాములంతా కలిసి 20 క్వింటాళ్ల బియ్యం, రైస్‌మిల్ అసోసియేషన్ నంబర్ 1, 2 కలిసి 10 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, బ్యాస్ సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, దోమకొండల చిన్న శ్రీనివాస్ గురుస్వామి, బొందుగుల రాజు గురుస్వామి, సామల రవి గురుస్వామి, పడాల శివప్రసాద్‌రావు స్వామి, ఎనిశెట్టి రమేష్ స్వామి, తాటిపల్లి రాంకి స్వామి పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డు గ్రహీతలకు సన్మానం



సేవారత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన ముదిరాజ్ నాయకులు

**జగదేవ్‌పూర్, జనవరి 5 (ప్రభాతవార్త):** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయిపూలే 192వ జయంతి రోజున మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు రాగుల రాజు, ముఖ్య సలహాదారుడు బలరాంలకు బిసి సేవారత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా వారిని గురువారం మునిగడప గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నర్ర స్వామి, మాందాపూర్ సర్పంచ్ లింగాల బిక్షపతి, మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్, యువజన ప్రధాన కార్యదర్శిలు తీగుళ్ల బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, పెద్దబాయి నర్సింలు, పశువుల కిషన్, యూత్ అధ్యక్షుడు నర్ర బాబు, చెక్కల వెంకటేశం, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బాలుముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

**మర్కుక్, జనవరి 5 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం సురక్షితమని సర్పంచ్ భాగ్యబిక్షపతి అన్నారు. గురువారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లికి ప్రజల వద్దకే ఆర్టీసీ ప్రచార రథం చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో కళాకారుల చేత ఆటపాటల ద్వారా ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడానికి ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ప్రజల వద్దకు ఆర్టీసీ ప్రచార రథం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలుకాకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణంచేయడం ద్వారా సురక్షితంగా గమ్యానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఎస్‌టిఐ కనకలక్ష్మి, స్థానిక ఉపసర్పంచ్ కనకయ్య, ఆర్టీసీ సిబ్బంది స్వాతి, నర్సింలు, జైపాల్, సాయికిరణ్, ప్రజలు పాల్గొన్నారు.



ఎర్రవల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**రాయపోల్, జనవరి 5, ప్రభాతవార్త :** అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ షేక్ మహబూబ్ కథనం ప్రకారం... కొత్తపల్లి గ్రామానికి చెందిన కార్నల లాలు(40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో ఆటో, ఇతర వాహననాలు కొనడంతో వాటిలో నష్టం రాగా మళ్లీ అమ్మేశాడు. చెరువు నీరు రావడంతో అతనికున్న రెండకరాల పొలం మునిగిపోయింది. గతంలో వ్యవసాయంలో, వాహననాలలో పెట్టిన పెట్టుబడులు మొత్తం రూ. 10 లక్షల వరకు అప్పు కాగా వాటిని ఎలా తీర్చాలని రోజు ఇంట్లో వారికి చెప్పుకుంటూ బాధపడేవాడు. బుధవారం రాత్రి ఇంట్లోనే పడుకున్నాడు. ఉదయం చూసే సరికి ఇంట్లో లేకపోవడంతో ఇంటి వెనకల ఉన్న వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**నంగునూర్, జనవరి 5, ప్రభాతవార్త :** బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. రాజగోపాల్‌పేట ఎస్ఐ కథనం ప్రకారం... పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి హరికృష్ణ దిశదినకర్మ కార్యక్రమంలో భాగంగా బావండ్ల చింత కల్వర్టు వద్ద ఉండగానే అదే గ్రామానికి చెందిన కవ్వం అనిల్‌రెడ్డి బైక్‌పై అజాగ్రత్తగా వచ్చి ఏటి హరికృష్ణకు అక్కడే ఉన్న గుండెల్లి ఎల్లయ్యకు టక్కరివ్వగా గుండెల్లి ఎల్లయ్యకు గాయాలు కాగా ఏటి హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజగోపాల్‌పేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.



బిజెపిలో చేరిన జనసేన పార్టీ కార్యకర్తలను ఆహ్వానిస్తున్న దృశ్యం

## బిజెపిలో చేరిన జనసేన పార్టీ కార్యకర్తలు

**సదాశివపేట, జనవరి 5, ప్రభాతవార్త:** దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదర్శ పాలనను చూసి ఆకర్శితులై సదాశివపేట మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల నాయకులు కుమ్మరి రవితో పాటు 10మంది కార్యకర్తలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అంబదాస్ అధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు బిజెపి కండువ కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అంబదాస్ మాట్లాడుతూ ఈ రోజు దేశంలో 125కోట్ల మంది భారతీయులను కన్నబిడ్డల్లా కాపాడూ సంక్షేమ పాలనను అందిస్తూ 18రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత భారత ప్రధాని అని రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని యువకులు భారతీయ జనతా పార్టీలోకి చాలా మంది చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, కార్యదర్శి హరీష్, ప్రభు, ప్రదీప్, హరికృష్ణ, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 5, ప్రభాతవార్త:** పేదలను ఆదుకోవడమే తెరాస ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మె ల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లా డు తూ పేద ప్రజల కొరకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి పెద్దన్నలగా ఆదు కుంటున్నారన్నారు. అనంతరం నిజాంపేట మండలంలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన బోయిని రాజుకు సంబంధించి రెండు పశువులు కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించాయి. విద్యుత్ శాఖ అధి కారులు స్పందించి ప్రభుత్వం ద్వారా రూ.80,000వేల చెక్కును ఎమ్మె ల్యేఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, గ్రామ సర్పంచ్‌లు రాజు, నవాబ్‌పటేల్, సంజీవరెడ్డి, మాజీమండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీపీ తనయులు జలేందర్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టపనకు భూమిపూజ

నారాయణఖేడ్ పట్టణంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టపన కొరకు ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడుచుకోవాలని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రుబినా బేగం నజీబ్, మున్సిపాల్ వైస్ ఛైర్మన్ పరశురాం, ఎ.ఎంసీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, గౌడ సంఘం నాయకులు సుదర్శన్‌గౌడ్,అంజాగౌడ్, రాంచందర్‌గౌడ్ పాల్గొన్నారు.

### తెరాస హయాంలోనే గ్రామాలు అభివృద్ధి: ఎంపీపీ

తెరాస హయాంలోనే అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధి చెందాయని సిర్గాపూర్ ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం సిర్గాపూర్ మండల పరిధిలోని సూర్యతండాలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను జీపీ ఫండ్ నిధులతో సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు.

### జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 5 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. టీయుడబ్ల్యుజె హెచ్ 143 రాష్ట్ర ద్వితీయ మహాస భలు సంగారెడ్డిజిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ఈనెల 8,9, 10 తేదిలోల పటాన్‌చెరువులోని జీఎమ్మార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించ తలపెట్టిన యూనియన్ మహాసభ ఐజేయు ప్లీనరీ వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సభ ఆహ్వాన పత్రికను యూనియన్ నేతలు అందజేశారు.

### రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

**కంగ్టి, జనవరి5 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని దేగుల్‌వాడి గ్రామంలో గురువారం రైతులు సాగు చేస్తున్న రబీ పంటల వివరాలను గ్రామ రైతువేదికలో సంబంధిత క్లస్టర్ ఏఈవోల దగ్గర నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పిస్తుందని, పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అదవిధంగా ఈ కేవైసీ చేసుకోని రైతులు తప్పకుండా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వంశీ, గ్రామ సర్పంచి పోగుల చంద్రవ్వ, ఎంపీటీసీ గోవింద్‌రెడ్డి, వీఆర్‌ఏ కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతితో కూడిన బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

**టిఎస్ ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్**

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ, రామచంద్రాపురం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు, పాఠశాలకు 2023 నూతన సంవత్సర క్యాలేండర్, డైరీ, జీవోల పుస్తకము, 75 వసంతల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా విడుదల చేసిన సావనిరు ప్రత్యేక సంచికను ఉపాధ్యాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, జిల్లా ప్రతాపరెడ్డి, జిల్లా నాయకులు రాజ్‌రెడ్డి, రామచంద్రాపురం మండల అధ్యక్షులు విజయ్‌కుమారఃలు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యా సమస్యలు పరిష్కారం కాకపోగా రోజురోజుకు మరింత పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. గత 15 ఏళ్లుగా పర్యవేక్షణ అధికారులు లేక పోవడం, గత ఏడేళ్లుగా ఉద్యోగులకు ప్రమోషన్లు చేపట్టాక విద్యా వ్యవస్థ నిరాశతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధానకార్యదర్శి పండి, మండల ఆర్థిక కార్యదర్శి ప్రకాస్, నాయకులు దామోదర్, అనితారెడ్డి, మమత, సరియ నాయక్, ఉషశ్రీ, పుష్పలత, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తాగినమత్తులో బస్సు అద్దం పగులగొట్టిన మాజీ సర్పంచ్

**అల్లాదుర్గం, జనవరి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో తగినమత్తులో బస్సు అద్దాలను పగులగొట్టడంతో కేసు నమోదు చేసినట్లు అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.అల్లాదుర్గం డాన్‌బాస్కో పాఠశాలకు చెందిన బస్సు పాఠశాల విద్యార్థులను తీసుకొని వస్తుండగా అల్లాదుర్గం బస్‌స్టాండ్ సమీపంలో మాజీ సర్పంచ్ కుర్మ నర్సింలు తప్పతగిన మత్తులో రాయితో బస్సుపైకి విసరగా అద్దలు పగిలినట్లు ఈ మేరకు డాన్‌బాస్కో పాఠశాల యాజమాన్యం ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని మాజీ సర్పంచ్ కుర్మ నర్సింలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బస్సులో ఉన్న విద్యార్థులకు ఏలాంటి గాయాలు కాలేవని ఎస్ఐ తెలిపారు.

# మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ అధికారులకు ఆదేశాలు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త:**

జిల్లాలో ఈ నెల 6న మంత్రి హరీష్ రావు పాల్గొననున్న కార్యక్రమాలన్నీ సక్రమంగా జరిగేలా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ ఆయా అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి జనవరి 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యలో గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి పర్యటన షెడ్యూల్ మేరకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకబ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల ఇంఛార్జ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాలన్నీ సాఫీగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లు కలెక్టర్‌కు వివరించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జెడ్పీసీఈవో ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి, వ్యవసాయ శాఖ జేడీ నరసింహరావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ హనుమంత్‌రెడ్డి**

**నాగల్‌గిద్ధ, జనవరి 5, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ హనుమంత్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కారముంగి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సును ఉద్దేశించి హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాల్లో రైతులు తమ పేర్లు, భూ సర్వే, నివాసం తప్పుగు దొర్లిఉంటే వాటిని రెవిన్యూ సదస్సుల్లో సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత గుండేరావు పాటిల్, జూనియర్ అసిస్టెంట్ జాదవ్ కృష్ణ, శంకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణులకు అండగా ఉందాం

**-క్యాలెండర్ ఆవిష్కరణలో బ్రాహ్మణ సంఘం**

**న్యాల్‌కల్, జనవరి 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని నిరుపేద బ్రాహ్మణులకు అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉండాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణ సమాజం సేవా సమితి మండల అధ్యక్షులు, కార్యదర్శి సతీష్‌కులకర్ణి, మోహన్‌రావు జ్యోషిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో బ్రాహ్మణ సమాసం సేవా సమితి ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌కులకర్ణి, మోహన్‌రావు జ్యోషిలు మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. ఫిబ్రవరి మాసంలో నిర్వహించే ఉపనయనాల కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించామన్నారు. సమాజ సేవకు చేపడుతున్న కార్యక్రమాలపై వివరించామన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం సేవా సమితి జిల్లా సభుభ్యలు జగదంబరావు కుల్‌కర్ణి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌రావు, జిల్లా సలహా సభ్యులు గిరీష్‌రావు జ్యోషి, శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, బడశేషి శ్రీధర్‌రావు, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉప సర్పంచ్ చెక్ పవర్ అభ్యర్థిని ఎంపిక

**ఎంపీడీవో చంద్రశేఖర్**



నూతన ఉప సర్పంచ్ చెక్ పవర్ అభ్యర్థి సీనియర్ వార్డు సభ్యురాలు విమల

**గుమ్మడిదల, జనవరి 5, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలంలోని అన్నారం పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిందని గత కొద్ది రోజుల క్రింతం సర్పంచ్ ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేయడంతో నూతనంగా వార్డు సభ్యుల్లో ఒకరికి చెక్ పవర్ ఇవ్వడానికి సీనియర్ వార్డు సభ్యురాలు గడ్డం విమల అధ్యక్షతన సమావేశం నిర్వహించి, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీఓ దయాకర్ రావు లు హాజరై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మెజార్టీ వార్డు సభ్యుల అభిప్రాయం మేరకు తుంది నిర్ణయం ఉంటుందన తన పేరును జిల్లా ఉన్నత అధికారులకు పంపుతామని సూచించారు. 14వ వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, 5వ వార్డు సభ్యుడు బి నరహరి పోటి పడగా మెజార్టీ వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్‌ను ప్రతిపాదించడంతో తన పేరును జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో 13 మంది వార్డు సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్, కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడకు టీఎస్ ఆర్టీసీ రెండు స్లీపర్ సర్వీస్‌లు

**బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ సుధాకర్ రావు**

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**

రామచంద్రాపురం పరిధిలోని బీహెచ్‌ఈఎల్ నుండి కాకినాడ వెళ్ళే ప్రయాణీకులకు టీఎస్ ఆర్టీసీ రెండు స్లీపర్ సర్వీస్‌లను అందుబాటులోకి తేవడం జరిగిందని గురువారం బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ సుధాకర్ రావు తెలిపారు. ఈ యొక్క సర్వీస్‌లను టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎండీలు, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లిలో ప్రారంభించారని అన్నారు. ప్రతి రోజూ 19, 15, 20:45 నిమిషాలకు బీహెచ్‌ఈఎల్ డిపో నుండి బస్సులు రాజమండ్రి మీదుగా కాకినాడకు బయలుదేరుతాయని తెలిపారు. ఈ బస్సులలో వైఫైతో పాలు వాటర్ బాటిలన ఏర్పాటు, సీసీ కెమెరాలు, విశాలమైన బెర్తులు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు విరివిగా ఉపయోగించుకోవాలని బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ కోరారు.

## ప్రణాళిక బద్ధంగా డివిజన్ల అభివృద్ధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:**

బల్దియ పరిధిలోని డివజన్లను ప్రణాళికబద్దంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్ కాలనీలో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సిసి రోడ్ల నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం ఇటీవల ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విజయ్ కుమార్, రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, భారత్ రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు ఆఫ్జల్, బండ్లగూడ ఏరియా అధ్యక్షులు గోపాల్, కొమరగూడెం వెంకటేష్, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్‌లో అత్యుత్తమ అవకాశాలపై వైబినార్

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ అర్కిటెక్చర్ హైదరాబాద్-విశాఖపట్టణంలు సంయుక్తంగా "ఆర్కిటెక్చర్‌లో విజయవంతమైన కెరీర్" అనే అంశంపై జనవరి 8, 2023 (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల మధ్య వెబినార్‌ను నిర్వహించనున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ వెల్లడించారు. తాము గత ఏడాది నుంచి వరుసగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబినార్లలో భాగంగా దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బెర్లిన్ (జన్మనీ) లోని ప్రముఖ ఆర్కిటెక్ట్, సాంకేతిక కళాకారుడు, కంప్యూటేషన్ డిజైనైర్ రితయన్ రథ్ ఈ వెబినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు జూమ్ లిక్ ద్వారా ఈ వెబినార్‌లో పాల్గొనవచ్చిని, ఇతర వివరాల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధా రాయ్ కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.



కార్యకర్తలతో సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

## కార్యకర్తలకు అండగా ఉంటాం : డిసిసి ప్రధాన కార్యదర్శి

**నాగల్‌గిద్ధ, జనవరి 5, ప్రభాతవార్త :** మండలంలోని మోర్గి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గురువారం చంద్రశేఖర్‌రెడ్డి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు సిద్దమప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట గౌడ్‌గామ్ సర్పంచన అనిల్ పాటిల్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ పాటిల్ ఉన్నారు.

## నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం : ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్ (కోహీర్), జనవరి 5, ప్రభాతవార్త:** పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తోందని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 121మంది లబ్దిదారులకు 1 కోటి 21లక్షల 14వూల 36 రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరే రాష్ట్రంలోనే అమలు కావడం లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలుయాదవ్, జడ్పీటిసి సభ్యులు రాందాస్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు బంటు రామకృష్ణ, ఎంపిపి ఉపాధ్యక్షులు షికీర్ అలీ, పిఎసిఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు అబేదతాలల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఇఫ్తేకర్, నాయకులు సుభాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కలీం, జావీద్‌న, పి సందీప్‌కుమార్, దినకర్, వాజిద్, అస్లామ్, అన్సర్, సర్పంచులు రమేష్, సంగారెడ్డి, రాజశేఖర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉందాం-అభివృద్ధిని సాదిద్దాం

**-పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ సుజాత**



పంచాయితీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ సుజాత

**ఝరాసంగం, జనవరి 5, ప్రభాతవార్త:** గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో అభివృద్ధిని సాదించేందుకు పంచాయితీ కార్యదర్శులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ఉండాలని ఎంపిడిఓ సుజాత పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రెదమైన ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాత పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లోని నర్సరీలోని బ్యాగ్ ఫిల్లింగ్ చేసి విత్తనాలు నాటుటకు సిద్దంగా ఉండాలన్నారు. పల్లెలు పచ్చదనంతో ఉట్టిపడేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి హామి ప్రతి కూలి ఆదార్‌కార్డులను లింక్‌చేయించాలని సూచించారు. తమ ఆధీనంలో ఉన్న రిజిష్టార్‌లను ఎప్పటికి అప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. తడిపొడి చెత్తను వేరు చేయాలని, పొడి చెత్తను అమ్మగా వచ్చిన డబ్బులను గ్రామ పంచాయితీ ఖాతాలో జమచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి**

**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి అన్నారు. గురువారం భారతీనగర్ డివిజన్ ఎంఐజి కాలనీలోని ఇందిరా గాంధీ మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలో తమ ప్రతిభను చాటుకున్నారు. గెలుపొందిన విజేతలకు కార్పొరేటర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర గాంధీ మహిళా మండలి ప్రెసిడెంట్ జ్యోతి, మాజీ కౌన్సిలర్ నాగమణి, శ్రీలత, సంధ్య, లక్ష్మి, రాధ, అనిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి



లబ్దిదారునికి ఎల్‌ఓసిని అందజేస్తున్న చింతా ప్రభాకర్

## నిరుపేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్

**మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సదాశివపేట, జనవరి 5, ప్రభాతవార్త:**

సిఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేద రోగులకు అపన్న హస్తంగా పని చేస్తోందని తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలోని 8వ వార్డు రాఘవేంద్రనగర్‌కు చెందిన అనిత భర్త బస్వరాజ్‌కు 60వేల ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవైట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థిక భారం ఏర్పడిన వారికి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో వారికి ఆర్థిక భారం తగ్గించడానికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంద మొత్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచ్ నవీన్‌కుమార్, కౌన్సిలర్లు నాసీర్‌భాయ్, ముభిన్, మోహియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ

తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం పిఆర్‌టియు రాష్ట్ర క్యాలండర్, సంగారెడ్డి జిల్లా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వల్లనే ఈ రోజు సమాజంలో పరిస్థితులు మారాయని, గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించిన మన జిల్లా పదవ తరగతి ఉత్తీర్ణతలో ఈ సంవత్సరం మొదటి స్థానంలో నిలబడాలని మంత్రి హరీష్‌రావు కోరిక అని, దానికి తగినట్లు కలెక్టర్ నుండి ఉపాధ్యాయుల వరకు శ్రమిస్తున్నారని అనుకున్న లక్ష్యం సాధిస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బాద్యులు రంగనాయకమ్మ, అశోక్, మహ్మద్ ఇల్యాస్, జాకీర్, గోపాల్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



కాలనీవాసులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్

**అమీన్‌పూర్, జనవరి 5, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని టైలర్ కాలనీలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గురువారం పర్యటించి కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి త్వరగా నిధులు కేటాయిస్తామని హామి ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకూడదని తెలిపారు.కౌన్సిలర్లు మున్నా, బిజిలి రాజు, కృష్ణ, జగదీశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో గురువారం అధికారులతో కలిసి సిసిరోడ్లు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని ఆయన తెలిపారు. కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### సదాశివపేట నుండి మాలపహాడ్ వరకు బస్సుసర్వీస్ ప్రారంభం

**సదాశివపేట, జనవరి 5, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని ఆర్టీసీలో భాగంగా ప్రజల వద్దకు ఆర్టీసీ అని సదాశివపేట పట్టణం నుండి మాలపహాడ్ వరకు నూతన బస్సుసర్వీస్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ గ్రామస్తులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.డిపో మేనేజర్ ఉపేంద్ర, డివిఆర్‌రెడ్డి, ప్రకాష్, పట్టణ కంట్రోలర్, గ్రామ సర్పంచ్ నాగమణి, ఎంపిటిసి సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న ఎంపిడిఓ

**న్యాల్‌కల్, జనవరి 5, ప్రభాతవార్త:** మండల ఎంపిడిఓగా వెంకట్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌రెడ్డి ప్రథమ పూజలు అందుకునే పార్వతీ తనయుడు వినాయకుడు కొలువున్న మండలంలోని రేజంతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధి వినాయక ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఎంపిడిఓ హోదాలో తొలిమారు చేరుకున్న వెంకట్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో అలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## కేతకి ఆలయంలో సివిల్ జడ్జి పూజలు

**ఝరాసంగం, జనవరి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం పెద్దపల్లి జిల్లా సివిల్ జడ్జి అర్జున్ తన కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరు కున్న జడ్జి దంపతులు ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకున్నారు. జడ్జి దంపతులను ఆలయ మర్యాదలతో ఆలయ స్వాములు ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో జంగస్వాములు మం త్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జడ్జి దంపతులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

### రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ 10వ ప్లీనరీ మహాసభల ఆహ్వాన ప్రతికను బుధవారం సాయంత్రం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ మహాసభలకు పటాన్‌చెరు వేధికగా నిలవడం సంతోషకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నామని తెలిపారు. మహాసభల విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాన పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆఫ్జల్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, తెలంగాన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయల్, యొగానంద్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**అల్లాదుర్గం, జనవరి 5, ప్రభాతవార్త:** మండలం కేంద్రమైన అల్లాదుర్గంలో టిస్ పిఆర్‌టియు అల్లాదుర్గం మండల శాఖ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాలు ధనుంజయ, జనార్ధన్ చేతుల మీదుగా 2023 క్యాలేండర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యు మండల శాఖ అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి టి రాంజా నాయక్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా ప్రమోషన్లు, బదిలీలు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైన ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి, ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.